## మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ సురేఖారెడ్డి



చెరువులో చెపపిల్లలను వదులుతున్న ప్రజాప్రతినిధులు

మరికల్, అక్టోబర్ 6: మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేమని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, ఎంపీపీ శ్రీకళారెడ్డి అన్నారు. శుక్రవారం వారు మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ప్రభుత్వం సబ్సిడీపై అందించిన 80 వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం సబ్సిడీపై చేప పిల్లలను అందించడంతో పాటు పెద్దవయ్యాక వాటిని విక్రయించేందుకు మత్స్యకారులకు వాహనాలను అందజేస్తున్నదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ కస్పె గోవర్ధన్, మండల కోఆప్షన్ సభ్యుడు మతీన్, బీఆర్ఎస్ యుత్ మండల అధ్యక్షుడు గొల్ల రాజేశ్‌యాదవ్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సూరిటి చంద్రశేఖర్, జిల్లా మత్స్య శాఖాధికారి రాణాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డితోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువజన సంఘం నాయకులు

దామరగిద్ద, అక్టోబర్ 6: ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు బస్వరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మండంలోని వత్తుగుండ్ల, కంసాన్‌పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.ఆర్.రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కానుకుర్తి ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అంజి పుట్టి, నాయకులు అశోక్‌గౌడ్, శ్రీధర్, కేవీఎన్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉండాలి

- డీసీఆర్బీ ఎస్సై సునీత



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఎస్సై సునీత

నారాయణపేట, అక్టోబర్ 6: పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాన ఉండాలని డీసీఆర్బీ ఎస్సై సునీత పోలీసు సిబ్బందికి సూచిచారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని ఈ లర్నింగ్ సెంటర్‌లో జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న టెక్‌టీం ఆపరేటర్లు, స్టేషన్ రైటర్లకు ఒకరోజు శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంపై వివిధ వర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి యాప్స్ నిర్వహణలో శిక్షణ ఇవ్వాలన్నారు. సాంకేతిక సమస్యలు తొలిదశలోనే గుర్తించాలని, స్టేషన్‌కు సంబంధించిన నేర సమాచారం సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. వివరాలను ఆన్‌లైన్‌లో అధికారులకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ఐటీ కోర్ టీం శ్రీనివాసులు, సాబేర్, శ్రీజ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం

- అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి
- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పేటలో ఆర్అండ్‌బీ అతిథిగృహ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 6: బడుగు, బలహీనవర్గాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, పేట జిల్లాగా ఏర్పాటయ్యాక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సింగారం చౌరస్తా వద్ద రూ.4.50కోట్లతో నిర్మిస్తున్న రహ దారులు భవనాల శాఖ అతిథి గృహం పనులకు ఎమ్మెల్యే జెడ్పీ చైర్‌పర్సన్ వనజాగౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేట జిల్లాగా ఏర్పాటయ్యాక దశల వారిగా వివిధ జిల్లా స్థాయి కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో డీఈ రాములు, విష్ణు, మున్సి పల్ చైర్‌పర్సన్ అనసూయ, వైస్‌చైర్మన్ హరినారాయణ భట్టడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులు ప్రారంభం

మరికల్, అక్టోబర్ 6 : మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగుల విశ్రాంతి గది, ఎలిగండ్లలో జెడ్పీ నిధులతో నిర్మించిన తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయ వద్ద మహిళలకు బతుకమ్మ చీరలు, కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అప్పంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, పార్టీ జెండా ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం దేశంలో ఎకడా లేని పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలేని హామీలతో తెలంగాణ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. స్కాంలు చేసే కాంగ్రెస్‌ను, మతచిచ్చుతో ప్రజలను రెచ్చగొట్టె బీజేపీకి ప్రజలు బొందపెట్టాలని సూచించారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మరో సారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, ఎంపీపీ శ్రీకళ, వైస్‌ఎంపీపీ వరకుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దేవమ్మ, మామాదేవి, కస్పే గోవర్ధన్, తిరుపతి రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ సంపత్ కుమార్, తీలేరు విండో చైర్మన్ రాజేందర్ గౌడ్, ఎంపీటీసీలు గోపాల్, సూజాత, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు వాహిద్, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్,సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, తాసీల్దార్ సునీత, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏఈ వెంకటేశ్, ఎంపీఎం చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

### చేపపిల్లల విడుదల

ధన్వాడ, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని పెద్ద చెరువులో ప్రభుత్వం సరఫరా చేసిన 2లక్షల 15 వేల చేప పిల్లలను శుక్రవారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి మత్స్యకారులతో కలిసి వదిలారు. రైతు వేదిక దగ్గర మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.అలాగే ధన్వాడ, మంత్రోనిపల్లి, కంసాన్‌పట్లి,ఏంనోనిపల్లి, గున్మక్ల, మందిపల్లితండా, మందిపలిల్లో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. గున్మక్ల కడపరాయస్వామి దేవాలయం దగ్గర రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన రిటర్నింగ్‌వాల్‌ను ప్రారంభించి బతుకమ్మ చీరలను, క్రీడా సమాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ రాణా ప్రతాప్, జెడ్పీటీసీ విమాలాదేవి, ఎంపీడీవో విజయ లక్ష్మి, తాసీల్దార్ సిందుజా, సర్పంచులు ఆమరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, భారతీసచిన్, చంద్రప్ప, శాంతమ్మ, వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు సుధీర్‌కుమార్ రావు, ఉమేశ్ కుమార్, గోవర్ధన్ గౌడ్, మాధవి, కడపయ్య, ప్రమీల మ్మ, ధన్వాడ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు నర్సిం హులు నాయుడు, కార్యదర్శి నర్సింహులు, బాలనర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

- ఎంపీపీ వనజమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వనజమ్మ

మక్తల్‌టౌన్, అక్టోబర్6: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎంపీపీ వనజమ్మ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపీపీ ఎజెండా ప్రవేశ పెట్టారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, విద్యుత్‌శాఖాధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్ల పనితీరును పైఅధికారులు పరిశీలించి పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పోష్టికాహారం సరిగా అందుతుందా లేదాఅని సమీక్షించాలని ఆదేశించారు. సమావేశంలో తాసీల్దార్ సవర్ణరాజ్, ఎంపీడీవో సద్గుణ, వైస్ ఎంపీపీ రామేశ్వరమ్మ, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## దళిత బంధుతో ఆర్థిక స్వావలంభన




అవగాహన కల్పిస్తున్న అధికారులు

ధన్వాడ, అక్టోబర్ 6: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధుతో ఆర్థిక స్వావలంభన సాధించాలని జిల్లా హర్టికల్చర్ ఆధికారి హరి ప్రసాద్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండో విడుత దళితబంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ లబ్ధిదారులు ఆర్థికంగాఎదిగేందుకు కురగాయ లు, పండ్లతోటల పెంపకం చేపట్టాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ దళిత బంధు పథకంలో డ్రోన్ పరికారల ద్వారా పంటలకు మందులు పిచికారీ చేసుకోవచ్చన్నారు. దీని ద్వారా ఆర్థింగా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అలాగే ఇటుక బట్టీల ఏర్పాటుతో దళితులు ఆర్థికాభివృద్ధి చెందుతారని ఆన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, ఎంపీపీ శ్రీకళ, వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీడీవోశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 6: డీపీఆర్‌వో కార్యాలయంలో ఏపీఆర్‌వో, పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) పోస్టులు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ శ్రీహర్ష శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఏపీఆర్‌వో పోస్టుకు బ్యాచిలర్ డిగ్రీ లేదా డిప్లొమా ఇన్ జర్నలిజం, పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టుకు సాంకేతిక విద్య, శిక్షణ బోర్డు ద్వారా సినిమాగ్రఫీలో డిప్లొమా లేదా తత్స మాన ఆమోదిత అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత గత అభ్యర్థులు ఈనెల 7వ తేదీలోపు http:// narayanapet. telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని లేదా నేరుగా కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న యాదవ సంఘం నాయకులు

కోస్గి, అక్టోబర్ 6 : రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాస్‌యదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాదవ సంఘం పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొల్ల నర్సింహులు ఆధ్వర్యంలో కోస్గి ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్‌యదవ్, జిల్లా వర్కరింగ్ ప్రసిడెంట్ రమేశ్ యదవ్, జిల్లా డైరక్టర్ శ్రీనివాస్ యాదవ్, మన్నెనరేశ్, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.